సిఎం జిల్లా పర్యటనకు పటిష్ట ఏర్పాట్లు : కలెక్టర్

ప్రజాశక్తి - కడప : ఈ నెల 26 నుంచి 29 వరకు జిల్లాలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటనను ప్రోటోకాల్ నిబంధనల మేరకు పటిష్ట ఏర్పాట్లు చేయాలని కలెక్టం శ్రీధర్ చెరుకూరి అధికారులను ఆదేశించారు. మంగళవారం రాత్రి ఎస్పి అశోక్ కుమార్, జెసి అదితిసింగ్, డిఆర్ఒ విశ్వేశ్వర నాయుడులతో సిఎం పర్యటనపై సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జిల్లా పర్యటనలో భాగంగా విధులు కేటాయించిన అధికారులందరూ ప్రోటోకాల్ నిబంధనలను తూచా తప్పక పాటించాలన్నారు. సభా ప్రాంగణం, పరిసరాలలో పారిశుధ్య పనులు పక్కాగా ఉండాలని పేర్కొన్నారు. కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు పకడ్బందీగా నిర్వహించాలన్నారు. సమావేశంలో కడప ఆర్‌డిఒ జాన్ ఇర్విన్, డిపిఒ రాజ్యలక్ష్మి, డిఎంహెచ్ఒ డాక్టర్ నాగరాజు, పోలీసు, ఫైర్ ఆఫీసర్ ధర్మా రావ్, విద్యుత్, ఆర్ అండ్‌బి, పిఆర్ ఎస్ఇ శ్రీనివాస రెడ్డి వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

కార్పొరేట్ల సేవలో మోడీ

- కార్మిక వర్గాన్ని విస్మరించిన బిజెపి ప్రభుత్వం
- ఆర్‌డిఒ కార్యాలయం ఎదుట ధర్నాలో కార్మిక సంఘాల నాయకులు

ప్రజాశక్తి- కడప అర్బన్

కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలని, కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోడ్లు రద్దుచేయాలని కోరుతూ కార్మిక సంఘాల కేంద్ర కమిటీ పిలుపుమేరకు మంగళవారం కడప సబ్ కలెక్టరేట్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఐటియుసి, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శులు నాగ సుబ్బారెడ్డి, మనోహర్ మాట్లాడుతూ బ్రిటిష్ వారితో కార్మికవర్గం పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను సైతం మోడీ, మతోన్మాద ప్రభుత్వం భారతీయ కార్మిక వర్గాన్ని యాజమాన్యాలకు బానిసలుగా మార్చేందుకు నాలుగు లేబర్ కోట్లు తెచ్చిందని విమర్శించారు. ఈ లేబర్ కోడ్ల వల్ల కార్పొరేట్ల లాభాలు పెరిగి, కార్మికులు ఏ హక్కులు లేని బానిసలుగా మారిపోతారని ఆవేదన వ్యక్తం చేశారు. మూడు నల్ల చట్టాలతో రైతులను, 4 లేబర్ కోడ్లలో కార్మికులను కార్పొరేట్లకు దోచిపెట్టేందుకు కరోనా సంక్షోభాన్ని, ఉగ్రవాద సంక్షోభ పరిస్థితులను వాడుకున్నారని విమర్శించారు. కార్మిక, ప్రజా, రైతు వ్యతిరేక విధానాలకు సమ్మెల ద్వారా కట్టడి చేయాలని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎఐటియుసి జిల్లా అధ్యక్షులు జి.వేణుగోపాల్, ఎపి రైతు సంఘం జిల్లా కార్యదర్శి బి.దస్తగిరి రెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి వి. అన్వేష్, సిఐటియు నగర అధ్యక్ష, కార్యదర్శులు చంద్రారెడ్డి, వెంకటసుబ్బయ్య, అంగన్వాడీ యూనియన్ జిల్లా కార్యదర్శి బి.లక్ష్మీదేవి, సిఐటియు నాయకులు రామకృష్ణారెడ్డి, రామ్మోహన్, మున్సిపల్ యూనియన్ నాయకులు కేశవ, గోపి, సుబ్బరాయుడు, మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ నగర అధ్యక్షులు సుంకర రవి, పాల్గొన్నారు.

ప్రొద్దుటూరు : కార్మిక చట్టాలను పాద పద్ధతుల్లోనే కొనసాగించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి సత్యనారాయణ కోరారు. స్థానిక పాత బస్టాండ్ నుంచి శివాలయం వరకు మంగళవారం సిఐటియు ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలు అవలంభిస్తుందని పేర్కొన్నారు. ఎనిమిది గంటల పనిని రద్దుచేసి దాన్ని 12 గంటలకు పెంచాలని ఆలోచనలో బిజెపి ప్రభుత్వం ఉందని దీన్ని కార్మికులు తిప్పికొట్టే దానికి సిద్ధంగా ఉన్నారన్నారు. కార్యక్రమంలో సిఐటియు కార్యదర్శి విజయ్ కుమార్ బాబు, పకీరయ్య, శేఖర్ ,మున్సిపల్ యూనియన్ కార్యదర్శి సాల్మన్, కోశాధికారి రాఘవ, మోహన్ ప్రమీలమ్మ, రమణమ్మ, నీతమ్మ, అంగన్వాడీయూనియన్ కార్యదర్శి సుబ్బలక్ష్మి, సునీత, గీత సుబ్బలక్ష్మమ్మ మెడికల్ రఫ్స్ యూనియన్ అధ్యక్షులు నరసింహారెడ్డి, పశు వైద్య కళాశాల యూనియన్ నాయకులు సుబ్బారావు, రమణ, ఓబులేష్ ఐఎం ఎల్ సంఘ నాయకులు కృష్ణయ్య.సంజీవ పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

జమ్మలమడుగు రూరల్ : కార్మిక వర్గాన్ని పట్టు బానిసలుగా మార్చేందుకు కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ లను రద్దు చేయాలని సిఐటియు పట్టణ గౌరవ అధ్యక్షులు జి ఏసుదాసు తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక ఆర్డిఓ కార్యాలయం వద్ద నిరసన తెలియజేశారు. అనంతరం ఎఒ నిజాముద్దీన్‌కు, డిటి రూపేష్‌కు అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు అనుబంధం) పట్టణ ప్రాజెక్టు అధ్యక్ష కార్యదర్శులు వి.భాగ్యమ్మ, కె.లక్ష్మీదేవి, పట్టణ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు బి.నాగన్న, ఎస్.శేఖర్ వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ అంగన్వాడీ వర్కర్స్, మున్సిపల్ వర్కర్స్, ఆప్కాస్ అవుట్‌సోర్సింగ్, శానిటేషన్ వర్కర్లు, బిసి వెల్ఫేర్ వర్కర్స్ యూనియన్‌లలో పని చేస్తున్నటువంటి కార్మికులందరూ కేంద్ర ప్రభుత్వం తెస్తున్న లేబర్ కోడ్స్ వల్ల చాలా ఇబ్బందులు పడుతరని తెలిపారు. ప్రభుత్వా రంగ సంస్థలను పరిరక్షించి, ప్రయివేట్ రంగంలో రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిఐటియు పట్టణ ఉపాధ్యక్షులు ఎ. వినయ్‌కుమార్, అంగన్వాడీవర్కర్స్ నాయకురాలు బి. లక్ష్మి దేవి, కె.కృపామని, ఎల్లమ్మ, గురుదేవి, వెంకట లక్ష్మీ , సరస్వతి, హెల్పర్లు సిఐటియు నాయకులు అబ్రహం రవి చంద్రయుడు పాల్గొన్నారు.

ఆర్‌డిఒ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తున్న సిఐటియు, ఎఐటియుసి నాయకులు

ప్రొద్దుటూరులో నిరసన తెలియజేస్తున్న కార్మికులు, యూనియన్ నాయకులు

జిల్లాలో ఎనర్జీ పరిశ్రమలు!

నల్లబల్లెలో గాలి, సోలార్ హైబ్రిడ్ ఎనర్జీ
కొండాపురంలో అదానీ గ్రీన్ ఎనర్జీ
రాష్ట్ర మంత్రి మండలి సమావేశంలో ఆమోదం

ప్రజాశక్తి - కడప ప్రతినిధి

జిల్లాలో పునరుత్పాధక శక్తి ఆధారిత పరిశ్రమల ఏర్పాటు ప్రక్రియ ఊపందుకుంది. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అధ్యక్షతన మంగళవారం నిర్వహించిన కేబినెట్ సమావేశంలో పునరుత్పాదక శక్తి ఆదారిత పరిశ్రమల ఏర్పాటుకు మంత్రి మండలి ఆమోదం తెలిపింది. కడప జిల్లాలోని గంగదేవిపల్లి, నల్లబల్లె ప్రాంతాల సమీపంలో 260 మెటావాట్ల సామర్థ్యం కలిగిన ఎకోరమ్ ఎనర్జీ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, యామ్‌ప్లస్ ఎనర్జీ ఇండియా సొల్యూషన్స్ శక్తి ఆధారిత పరిశ్రమల ఏర్పాటుకు ఆమోదం తెలిపింది. కొండాపురం మండలం బొమ్మేపల్లి సమీపంలో సర్వే నెంబర్ 309.2, సర్వేనెంబర్ 310 పరిధిలో 41.99 ఎకరాల విస్తీర్ణంలో 1000 మెగావాట్ల ఉత్పాదన సామర్థ్యంతో కూడిన అదానీ గ్రీన్ఎనర్జీ లిమిటెడ్ సంస్థలను ఏర్పాటు చేయనుంది. ఎనర్జీ కంపెనీల ఏర్పాటుకు సంబంధించి ఎకరా రూ.ఐదు లక్షల చొప్పున రూ.2,09,95,000 విలువ కలిగిన చెల్లింపులు చేయాలని నిర్ణయించింది.

28న డిఎస్‌సి మోడల్ పరీక్ష : డివైఎఫ్ఐ

ప్రజాశక్తి- కడప అర్బన్

మాట్లాడుతున్న శివకుమార్

మోడల్ డిఎస్‌సి పరీక్ష ఈనెల 28న డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ముడియం చిన్ని, వీరణాల శివకుమార్ తెలిపారు. మంగళవారం జిల్లా కార్యాలయంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డివైఎఫ్ఐ పోరాట ఫలితంగా రాష్ట్రంలో డిఎస్‌సి నోటిఫికేషన్ సాధించామని తెలిపారు. మోడల్ డిఎస్‌సి పేపర్ ను ప్రముఖ విద్యావేత్త మాజీ ఎమ్మెల్సీ లక్ష్మ రావు చేత రూపొందించారని చెప్పారు. రాబోవు డిఎస్‌సి పరీక్షకు ఈ మోడల్ పరీక్ష ఎంతగానో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఎస్‌జిటి అభ్యర్థులకు మాత్రమే పరీక్ష నిర్వహిస్తున్నామని, ఈ విషయాన్ని అభ్యర్థులు గమనించాలని కోరారు. ఎంట్రీ ఫీజు రూ.50 అన్నారు. జిల్లాలోని అభ్యర్థులు మోడల్ డిఎస్‌సి పరీక్షను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వివరాలకు కడప 9912758515, 99 6664330, ప్రొద్దుటూరు 8008087023, 6302257340, బద్వేలు 905941422, 7799506227, జమ్మలమడుగు 9912758515 91000995538 నంబర్లు సంప్రదించాలని తెలిపారు. ఫోన్ చేసి పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు రెబ్బ నరసింహలు, నగర కార్యదర్శి విజయ్ పాల్గొన్నారు.

'యురేనియం' బాధితులకు న్యాయం చేస్తాం

ప్రజాశక్తి - వేముల

యురేనియం బాధిత గ్రామాలకు తప్పనిసరిగా కూటమి ప్రభుత్వం న్యాయం చేస్తుందని తెలుగుదేశం పార్టీ మొదటి నుంచి బాధిత గ్రామాల పట్ల ఎటువంటి లాపేక్ష లేకుండా పనిచేస్తుందని యురేనియం గ్రామాల్లో జరుగుతున్న పరిణామాలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటున్నామని బాధిత గ్రామాలకు న్యాయం చేసేందుకు ముందుండి పోరాడుతామని టిడిపి నియోజకవర్గ బిటెక్ రవి, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు పేర్ల పార్థసారధిరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం పులివెందుల టిడిపి కార్యాలయంలో యురేనియం టెయిలింగ్ పాండ్ వల్ల ప్రజలు పడుతున్న ఇబ్బందులను కెకెకొట్టాల, మబ్బుచింతల పల్లి గ్రామాలకు వారు స్వయంగా వెళ్లి పరిశీలించారు. టెయిలింగ్ పాండ్ ఎత్తు పెంచేందుకు యురేనియం అధికారులు చేస్తున్న ప్రయత్నాలను అడ్డుకోవాలని గ్రామస్తులు వారి దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ట్రేడ్ యూనియన్ నాయకుడు శ్రీనాథ్ రెడ్డి గ్రామస్తులు టెయిలింగ్‌పాండ్ లోపల జరుగుతున్న అక్రమాలను, నిర్మాణం లోపాలను బిటెక్ రవికి క్షుణ్ణంగా వివరించారు. ఆయన కూడా ఆ ప్రాంతాన్ని చూసిన తర్వాత విస్మయం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా నాయకులు మీడియతో మాట్లాడుతూ యురేనియం అధికారులు నిర్లక్ష్యం కారణంగా కెకె కొట్టాల గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నారని, ఇప్పుడు టెయిలింగ్‌పాండ్ పాండు ఎత్తును మరోసారి పెంచేందుకు ప్రయత్నాలు జరగడం బాధిత గ్రామాల ప్రజలలో భయాందోళన నెలకొని ఉందని చెప్పారు. బాధిత గ్రామాలకు న్యాయం చేసిన తర్వాతనే ఆ ప్రయత్నాన్ని అధికారులు ముందుకు సాగాలని తెలిపారు. టెయిలింగ్‌పాండ్‌ను మరో ప్రాంతంలో నిర్మించేందుకు యురేనియం అధికారులు ప్రయత్నాలు చేస్తున్నారని, కానీ కేవలం కెకె కొట్టాల గ్రామం ,మబ్బు చింతలపల్లి గ్రామానికి మధ్యలో ఉన్న భూములు మాత్రమే తీసుకొని ఎటువంటి ఉద్యోగాలు లేకుండా కేవలం నష్టపరిహారం మాత్రమే చెల్లిస్తామనడం సరైందని కాదన్నారు. బాధిత గ్రామాలలో తీసుకున్న భూముల రైతులకు యురేనియం ప్రాజెక్టులో ఉద్యోగాలు కల్పించాలన్నారు. యురేనియం అధికారులు బాధిత గ్రామాలకు న్యాయం చేయకపోతే పూర్తిస్థాయిలో వారే బాధ్యత వహించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. గ్రామాలకు ప్రజలకు న్యాయం చేసేంతవరకు కూటమి ప్రభుత్వం ఎప్పుడూ ముందు సాగుతుందనిచెప్పారు. త్వరలో ఈ ప్రాంతానికి ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌ను సైతం తీసుకురావడానికి ప్రయత్నం చేస్తున్నామని చెప్పారు. అంతవరకు ఆ పనులు అడ్డుకొని తీరుతామని తెల్చి చెప్పారు. టిడిపి నాయకులు టెలింగ్ పాండు సందర్శనకు వస్తున్నారన్న విషయం తెలుసుకున్న పోలీసులు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో తుంగభద్ర హై లెవెల్ కెనాల్ ఛైర్మన్ జోగిరెడ్డి, ఆర్‌డిఒ చిన్నయ్యతోపాటు బాధిత గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

గ్రామస్తుల సమస్యలు అడిగి తెలుసుకుంటున్న నాయకులు

మహానాడులో
అభివృద్ధి, పరిశ్రమలపై చర్చించాలి
- సిపిఎం నగర కార్యదర్శి రామమోహన్

ప్రజాశక్తి - కడప అర్బన్

టిడిపి నిర్వహించే మహానాడులో జిల్లా అభివృద్ధి, పరిశ్రమల స్థాపనలపై చర్చించాలని సిపిఎం నగర కార్యదర్శి రామమోహన్ పేర్కొన్నారు. మంగళవారం నగరంలోని మృత్యుంజయకుంటలో ఉన్న సిపిఎం కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. కడప నగర ప్రజానీకం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారంపై చర్చించి రానున్న కాలంలో చేయాల్సిన కృషి పై కార్యాచరణ రూపొందించేందుకు వీలుగా ఈనెల 22 న కడప నగర విస్తృత సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో టిడిపి మహానాడు కడప జిల్లాలో మూడు రోజులు జరుగుతోందని, ఈ సందర్భంగా కడప నగర అభివృద్ధి, జిల్లాలో ఉపాధి అవకాశాలపై చర్చించి సమగ్ర అభివృద్ధికి కార్యచరణ రూపొందించాలని సిపిఎం కోరుతోందన్నారు. జిల్లాలో వ్యవసాయం, పరిశ్రమలే కీలక ఆధారమన్నారు. టూరిజం అభివృద్ధికి పుష్కలంగా అవకాశాలు ఉన్నప్పటికీ దానిమీద శ్రద్ధ పెట్టడం లేదన్నారు. జిల్లాలో ఉపాధి అవకాశాలు లేక నిరుద్యోగ యువత ఇతర ప్రాంతాలకు వలస వెళ్లకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద ఉందన్నారు. ఈ సమస్య పరిష్కారం కోసం ఉక్కు పరిశ్రమ ఎప్పటిలోపు నిర్మాణం పూర్తి చేస్తారో ఒక సమగ్ర కార్యాచరణ రూపొందించాలని డిమాండ్ చేశారు. గతంలో టిడిపి నేతలు ఉక్కు పరిశ్రమ కోసం దీక్షలు చేపట్టిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఎర్రగుంట్లలో నాప రాయి, పెండ్లిమర్రిలో ఇనుప ఖనిజం లాంటి ముడి ఖనిజం ఉన్నా, పరిశ్రమల ఏర్పాటు మీద శ్రద్ధ లేకపోవడం వల్లనే నిరుద్యోగం పెరుగుతుందన్నారు. కడప నగరంలో రహదారులు లేని కాలనీలు అనేకం ఉన్నాయని, వాటికి తక్షణమే రహదారులు ఏర్పాటు చేసేలా అవసరమైన నిధులను కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. కడప నగర అభివృద్ధి మీద రానున్న కాలంలో సిపిఎం సమరశీల పోరాటాలకు సిద్ధపడుతోందని చెప్పారు. ఈ పోరాటాల్లో ప్రజలు భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు దస్తగిరిరెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

అధ్వానంగా కార్పొరేషన్ మరుగుదొడ్డి

ఇబ్బందులు పడుతున్న ప్రజలు, కార్మికులు
పట్టించుకోని కాంట్రాక్టర్

మరుగుదొడ్డి లోపల పగిలిపోయిన టైల్స్

ప్రజాశక్తి - కడప అర్బన్

జిల్లాలో నలుమూలల నుంచి ప్రజలు వివిధ పనుల మీద జిల్లా కేంద్రమైన కడప నగరానికి వస్తుంటారు. గతంలో కమిషనర్‌గా పని చేసిన సూర్య సాయి ప్రవీణ్ చంద్ ప్రజలు మరుగుదొడ్డి కోసం ఇబ్బందులు పడకూడదని నగరంలో అనేక కమ్యూనిటీ టాయిలెట్స్‌ను అందుబాటులోకి తెచ్చారు. ప్రస్తుతం కమిషనర్ మనోజ్‌రెడ్డి నగరంలో పర్యటిస్తూ ఎప్పటికప్పుడూ పారిశుధ్యం, మురుగుకాలువల నిర్వహణ, రోడ్ల భద్రతపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారు. ఎమ్మెల్యే మాధవి నగర అభివృద్ధిపై ఎప్పటికప్పుడూ అధికారులతో చర్చిస్తున్నారు. కానీ నగరంలో ఏర్పాటు చేసిన మరుగుదొడ్ల స్థితి గతుల గురించి ఏమాత్రమూ పట్టించుకోకపోవడంతో నిర్వహణ చాలా అధ్వానంగా తయారైంది. కార్పొరేషన్ కమిషనర్ ఛాంబర్ వెనుకవైపు ఉన్న మరుగుదొడ్డిని చూస్తేనే అర్థమవుతుంది. టాయిలెట్‌కు పోతే నీరు వచ్చే పరిస్థితి లేదు. టాయిలెట్స్ లోపలవేసిన టైల్స్ కొంత వరకు పగిలిపోయాయి. టాయిలెట్స్‌లో 3 బాత్ రూమ్స్ ఉపయోగించకుండా మూసివేశారు. ఇక్కడ ఉన్న కమ్యూనిటీ టాయిలెట్స్‌ను ఎక్కువగా పేద ప్రజలు ఉపయోగించుకుంటారు. ఎందుకంటే అన్నా క్యాంటిన్‌లో భోజనం చేసే వారిలో ఎక్కువ భాగం పేదలు. వీరికి అర్జెంట్‌గా టాయిలెట్ వస్తే వెళ్లాల్సింది కార్పొరేషన్ వెనుకవైపు ఉన్న కమ్యూనిటి టాయిలెట్స్. తీర అక్కడికి వెళ్లాక నీరు లేకపోతే ఆ పేదవాడి పరిస్థితి ఏమిటి. ఒకవేళ కార్పొరేషన్‌లో టాయిలెట్స్ ఉన్నాయనుకున్నా, పేద వాడు లోనికి వెళ్లేందుకు కొంత వరకు తటపటాయిస్తాడు, భయపడతాడు. ఎవరైన అరుస్తారేమో అని. పేదవాడికి కార్పొరేషన్‌లో టాయిలెట్స్ ఎక్కడ ఉండేది బహుశా తెలియకపోవచ్చు. ప్రస్తుతం ఈ టాయిలెట్స్ నిర్వహణ కార్పొరేషన్ ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో ఉంది. టాయిలెట్స్ శుభ్రం చేయడానికి నలుగురు కార్మికులు ఉన్నారు. నీరు అందుబాటులో లేనప్పుడు టాయిల్స్ నిర్మించడం ఎందుకు. కమిషనర్ స్పందించి కార్పొరేషన్‌లో ఉన్న టాయిలెట్స్ నిర్వహణపై సంబంధింత అధికారులను పిలిపించి నీటి సమస్య లేకుండా చూడాలని పేద ప్రజలు, అన్నా క్యాంటిన్‌కు వచ్చే వారు కోరుకుంటున్నారు. నగరంలో ఉన్న అనేక మరుగుదొడ్ల నిర్వహణ కాంట్రాక్ట్ కూడా పూరైనట్లు తెలుస్తుంది. కమిషనర్ వీటిపైన దృష్టి సారించాల్సిన అవసరం ఉంది.

టాయిలెట్‌లో నీరు రానిపరిస్థితి

ఆదర్శ ఉపాధ్యాయుడు రామస్వామి

ప్రజాశక్తి - కడప అర్బన్ : నేటి తరం ఉపాధ్యాయులకు ఆదర్శప్రాయుడు జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కొర్రపాటి రామస్వామి అని ఆర్‌జెయుపి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ గునిశెట్టి శ్రీనివాసులు అన్నారు. రామస్వామి పదవ వర్ధంతి సందర్భంగా స్థానిక మద్రాస్ రోడ్డు లోని భూజంగరావు స్మారక టీచర్స్ హోంలో ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. రామస్వామి జీవితాంతం ఉపాధ్యాయుల సేవలోనే ఉంటూ, జీవోల రామస్వామిగా అందరి మన్ననలు పొందారన్నారు. కార్యక్రమంలో టీచర్స్ హోం ప్రధాన కార్యదర్శి వెంకట సుబ్బయ్య, సహాధ్యక్షులు వీరన్న, ఉపాధ్యక్షులు ఆంజనేయులు పాల్గొన్నారు.

అధిక ధరలకు అమ్మితే చర్యలు
- అసిస్టెంట్ కంట్రోలర్ రవీంద్రారెడ్డి

ప్రజాశక్తి - కడప అర్బన్ : విక్రయదారులు వస్తువులను వినియోగదారులకు అధిక ధరలకు అమ్మితే చర్యలు తప్పవని లీగల్ మెంటాలజీ అసిస్టెంట్ కంట్రోలర్ కె.జి.రవీంద్రారెడ్డి హెచ్చరించారు. మంగళవారం కడప లీగల్ మెట్రాలజీ కార్యాలయంలో ప్రపంచ మెట్రాలజీ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా లీగల్ మెట్రాలజీ చట్టం, రూల్స్ గురించి అసిస్టెంట్ కంట్రోలర్ రవీంద్రారెడ్డి, ఇన్‌స్పెక్టర్ రమేష్ కుమార్ రెడ్డి ప్రసంగించారు. 'నో మోర్ నో లెస్ జస్ట్ ఎగ్జాక్ట్' అనే నినాదంతో డిపార్ట్‌మెంట్ పనిచేస్తుందని, తూకాలలో తేడాలు ఉన్నా, ఎంఆర్‌పి కంటే అధిక ధరలు వసూలు చేసినా, చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. లీగల్ మెట్రాలజీ పిసి రూల్స్ 2011 ప్రకారం కొనే ప్రతి ప్యాకెట్ పైన తయారీదారుడి చిరునామా, ప్యాక్ లోని వస్తువు పేరు, దాని నికర పరిమాణం, తయారీ తేదీ, గరిష్ట చిల్లర ధర, కస్టమర్ కేర్ నంబర్, మెయిల్ ఐడి, యూనిట్ సేల్ ప్రైస్ వివరాలు ఖచ్చితంగా ముద్రించాలని పేర్కొన్నారు. అలా లేని ప్యాకేజీలను వ్యాపారస్తులు విక్రయించరాదని పేర్కొన్నారు. కార్యక్రమంలో పెట్రోల్ పంపు, డీలర్, కిరాణా, ఐరన్ అండ్ స్టీల్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

స్కూల్ భవనాలను
కూల్చివేయించడం అన్యాయం
న్యూ మోడల్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ కరస్పాండెంట్ బి.వి.షర్మిల

మీడియాతో మాట్లాడుతున్న కరస్పాండెంట్

ప్రజాశక్తి - కడప అర్బన్

సిఎస్ఐ చర్చి వెనుక ఉన్న న్యూ మోడల్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ భవనాలను బిషప్, ఆయన కుమారుడు ప్రోక్లైన్లు తెచ్చి కూల్చి వేయించడం అన్యాయమని స్కూల్ కరస్పాండెంట్ బి.వి.షర్మిల ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బిషప్ చెప్పినట్లు తాను నడుచుకోలేదని కక్షపూరితంగా స్కూలు భవనాలను కూల్చి వేయించాడని పేర్కొన్నారు. గతంలో ఇలాంటి ప్రయత్నమే చేస్తే తాము పోలీసులకు ఫిర్యాదు చేశామని తెలిపారు. తనను పిలిపించి మాట్లాడిన బిషప్ 2025-26 విద్యా విద్యా సంవత్సరం వరకు సమయం ఇస్తున్నామని చెప్పి, రాత్రికి రాత్రి కూల్చివేశారని తెలిపారు. ప్రస్తుతం 250 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తూ ఉన్నారని పేర్కొన్నారు. 30 సంవత్సరాల నుంచి ఇక్కడ స్కూలు ఉందని, తాను ఈ స్కూలును 2020 లో తీసుకున్నారని చెప్పారు. అప్పటినుంచి తక్కువ ఫీజులతో స్కూల్ నిర్వహణ కొనసాగిస్తున్నారు తెలిపారు. విద్యార్థులకు సంబంధించిన సర్టిఫికెట్స్, మార్కు లిస్టులు, నగదు స్కూలు భవనంలో ఉన్నాయని చెప్పారు. భవనాలను కూల్చడంతో అవన్నీ కనిపించకుండా పోయాయని పేర్కొన్నారు. విద్యార్థులకు సర్టిఫికెట్స్ బిషప్, ఆయన కొడుకు ఇస్తారా అని ప్రశ్నించారు. విద్యా సంవత్సరం పూర్తయిన వారు టిసిల కోసం వస్తూ ఉన్నారని, వారికి ఏమి ఇవ్వాలో. తెలియని పరిస్థితి నెలకుని ఉందని చెప్పారు. ఈ ఏడాది విడుదలైన పదవ తరగతి పరీక్షలో 585 మార్కులు సాధించిన విద్యార్థులు ఉన్నారని పేర్కొన్నారు. జూన్‌లో స్కూల్ తెరుస్తారని తెలిపారు. భవనాలు లేకపోతే ఎక్కడ వారిని కూర్చోబెట్టాలో అర్థం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కరుణ, దయ, ప్రేమ అని బిషప్ చెప్పడమే తప, ఆయన పాటించడం లేదని తెలిపారు. పేద విద్యార్థులకు విద్యను దూరం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉన్నతాధికారులు, మత పెద్దలు జోక్యం చేసుకుని పేద విద్యార్థులకు న్యాయం చేయాలని కోరారు. పాస్టర్ కె.డి. ఐక్యత రావు మాట్లాడుతూ సిఎస్ఐ ఆస్తులపై బిషప్‌కు ఎలాంటి అధికారం ఉండదని పేర్కొ న్నారు. సమావేశంలో స్కూల్ డైరెక్టర్లు మనోజ్, హెచ్‌ఎం ధీరజ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

5న ఎపిజిఇఎ రాష్ట్ర కౌన్సిల్ సమావేశం

ప్రజాశక్తి - కడప అర్బన్ : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రాష్ట్ర కౌన్సిల్ సమావేశం జూన్ 5న విజయవాడలో దాదాపు పదివేల మందితో నిర్వహిస్తూ ఉన్నామని, ఉద్యోగులు పాల్గొని జయప్రదం చేయాలని ఎపిజిఇఎ జిల్లా అధ్యక్షులు వి.రఘురామ నాయుడు, కార్యదర్శి జె.సుదర్శన్ రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం రాజీవ్ మార్గ రోడ్డులో ఉన్న సంఘం కార్యాలయంలో ముఖ్య నాయకులు, తాలూకా జిల్లా కార్యవర్గ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర కౌన్సిల్ సమావేశానికి కడప జిల్లా నుంచి పది బస్సులతో వెళుతున్నట్లు తెలిపారు. సమావేశానికి ముఖ్యమంత్రి మంత్రులను ఆహ్వాని ంచినట్లు చెప్పారు. ఉద్యోగులకు రావాల్సిన మొండి బకాయిలు చెల్లించాలని, పిఆర్‌సి కమిటీ వేసి ఐ ఆర్ ను ప్రకటించాలని డిమాండ్ చేశారు. సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధ రించాలని పేర్కొన్నారు. అవుట్ సోర్సింగ్, కాంట్రాక్టు ఉద్యో గులను రెగ్యులర్ చేయాలని కోరారు. మహిళలకు ప్రసూతి సెలవులు పొడిగి ంచిన ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.రమేష్ కుమార్ మాట్లా డుతూ ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో ఎపిజిఇఎ ఎల్లప్పుడూ ముందు ంటుందని పేర్కొ న్నారు. రాష్ట్రస్థాయిలో సమస్యలు ఉంటే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్ర కౌన్సిల్ సమావేశాన్ని ఉద్యోగులు జయప్రదం చేయాలని కోరారు.

విద్యార్థులకు సంగీతంపై అవగాహన కల్పిస్తున్న గ్రంథాలయాధికారి

సంగీతంపై విద్యార్థులకు అవగాహన

ప్రజాశక్తి - చాపాడు

స్థానిక గ్రంథాలయంలో వేసవి శిక్షణ శిబిరాల్లో భాగంగా మంగళవారం విద్యార్థులకు సంగీతంపై గ్రంథాలయ అధికారి జె. శివ శంకర్‌రెడ్డి అవగాహన కల్పించారు. హార్మోనియం వాయిస్తూ సరిగమలపై క్షుణ్ణంగా వివరించారు. విద్యార్థులు చిన్నతనం నుండి సంగీతంపై అవగాహన కలిగి ఉండడం వల్ల మానసిక ప్రశాంతత కలుగుతుందని తెలిపారు. హార్మోనియంపై తనకు పట్టు ఉందని ఆసక్తి కలిగిన వారికి క్రమం తప్పకుండా శిక్షణ ఇస్తానని తెలిపారు. శిక్షణ తరగతుల్లో భాగంగా ప్రతిరోజు ఒక అంశంపై విద్యార్థులకు అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. అన్ని రకాల పుస్తకాలు అందుబాటులో ఉన్నాయని చదవడం అలవాటు చేసుకోవడం వల్ల విద్యార్థులకు ఎంతో ఉపయోగమని తెలిపారు. కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.

మాజీ ముఖ్యమంత్రులకు నివాళి

ప్రజాశక్తి - వేంపల్లె :మాజీ ముఖ్యమంత్రులైన ప్రకాశం పంతులు, కాసు బ్రహ్మానంద రెడ్డి చిత్రపటాలకు కాంగ్రెస్ నేతలతో కలిసి పిసిసి అధికార ప్రతినిధి తులసిరెడ్డి ఘన నివాళులర్పించారు. ప్రకాశం పంతులు 68వ, కాసు బ్రహ్మానంద రెడ్డి 31వ వర్ధంతులను పురస్కరించుకొని కాంగ్రెస్ నేతలు వేంపల్లెలో వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకాశం పంతులు స్వాతంత్ర్య సమర యోధునిగా, ఆంధ్ర రాష్ట్ర కమిటీ అధ్యక్షునిగా, సమైక్య మద్రాసు రాష్ట్ర ముఖ్యమంత్రిగా అటు కాంగ్రెస్ పార్టీకి, ఇటు రాష్ట్రానికి ఎనలేని సేవ చేశారని కొనియాడారు. సైమన్ కమిషన్‌కు ఎదురొడ్డి ఆంధ్ర కేసరిగా పేరు గాంచినట్లు చెప్పారు. విజయవాడ వద్ద కృష్ణా నదిపై నిర్మించిన ప్రకాశం బ్యారేజి ఆయన మానస ప్రాజెక్టు అన్నారు. అఆయన బట్టలు ఆయనే ఉతుక్కునే వారినే అంతటి నిరాడంబరుడు ప్రకాశం పంతులు అన్నారు. కాసు బ్రహ్మానందరెడ్డి రాష్ట్ర మంత్రిగా, ముఖ్యమంత్రిగా, కేంద్ర మంత్రిగా, గవర్నరుగా, ఏఐసీసీ అధ్యక్షునిగా అటు కాంగ్రెస్ పార్టీకి, ఇటు రాష్ట్రానికి, దేశానికి ఎంతో సేవ చేసినట్లు తెలిపారు. కాసు గొప్ప పరిపాలనాదక్షుడు అన్నారు. కార్యక్రమంలో పులివెందుల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సమన్వయ కర్త ధృవకుమార్ రెడ్డి, వేంపల్లె, వేముల, చక్రాయపేట, పెండ్లిమర్రి మండల శాఖ అధ్యక్షులు రామకృష్ణ, వెంకటేష్, మహబూబ్ బాషా, రామాంజనేయరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు డాక్టర్ సుబ్రమణ్యం, అమర్నాథ్ రెడ్డి, ఉత్తన్న, బద్రి, నాగరాజు, రమణ, వినయ్, వేమా రాజా, వేమయ్య, మదార్,సాయి పాల్గొన్నారు. **కడప :** బ్రిటిష్ వారిని ఎదిరించిన ఆంధ్ర కేసరి ప్రకాశం పంతులు అని జెకె విద్యా సాంస్కృతిక క్రీడాభివృద్ధి రాష్ట్ర అధ్యక్షులు లయన్ పటాన్ ఖాదర్‌బాషా అన్నారు. ఆంధ్రప్రదేశ్ తొలి ముఖ్యమంత్రి స్వర్గీయ టంగుటూరి ప్రకాశం పంతులు వర్ధంతి సందర్భంగా మంగళవారం 7 రోడ్ల సర్కిల్ వద్ద ఉన్న ఆయన విగ్రహానికి ఆర్‌కె రాయల్ కరీం సేవా సమితి ఆధ్వర్యంలో జెకె లయన్ పటాన్ ఖాదర్‌బాషా పూలమాల వేసి నివాళులర్పించారు.

బండలాగుడు పోటీలు వాయిదా

ప్రజాశక్తి - ఖాజీపేట : మండల పరిధిలోని తవ్వారు పల్లె గ్రామంలో హనుమజ్జయంతి సందర్భంగా నిర్వహించాలనుకున్న బండలాగుడు పోటీలను వాతావరణ పరిస్థితుల నేపథ్యం కారణంగా వాయిదా వేసినట్లు ఆలయ కమిటీ చైర్మన్ సందుల నాగ శివా రెడ్డి, కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. జూన్ 14న ఆలయ వార్షికోత్సవం సందర్భంగా బండలాగుడు పోటీలు నిర్వహిస్తారన్నారు. హనుమజ్జయంతికి కేవలం స్వామి వారికి ప్రత్యేక పూజలు మాత్రమే జరుగుతాయని తెలిపారు.

విద్యుత్ వృథా పట్టించుకోకపోతే ఎలా?

ప్రజాశక్తి - ఖాజీపేట

పగలే వెలుగుతున్న లైటు

'విద్యుత్ వృథాను అరికట్టండి. ఒక యూనిట్ విద్యుత్ ఆదా వెయ్యి యూనిట్ల ఉత్పత్తితో సమానం' ఇటువంటి ప్రకటనలు క్షేత్రస్థాయిలో ఎక్కడా అమలుకు నోచుకోవడం లేదు. వివరాల్లోకెళితే మండల పరిధిలోని పత్తూరు, పుల్లూరు పంచాయతీలలోని ఆయా గ్రామాలలో వీధి దీపాల నిర్వహణ అధ్వానంగా మారింది. రాత్రి పగలు తేడా లేకుండా నిరంతరాయంగా దీపాలు వెలుగుతుండడంతో త్వరగా మరమ్మతుకు గురవుతు న్నాయి. పంచాయతీలపై ఆర్థిక భారం కూడా పడుతుంది. వీధి దీపాల నిర్వహణను అధికారులు ఏమాత్రం పట్టించుకోకపోవడంతో ప్రజాధనం పెద్ద ఎత్తున వృథా కావడమే కాకుండా దీపాల త్వరగా కాలిపోతున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారుల దృష్టి సారించి వీధిదీపాలపై పర్యవేక్షణ చేసి వృథాను అరికట్టాలని పంచాయతీలోని ప్రజలు కోరుచున్నారు.

ఘనంగా జూనియర్ ఎన్‌టిఆర్ జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి- ఖాజీపేట : ప్రముఖ నటుడు జూనియర్ ఎన్‌టిఆర్ జన్మదిన వేడుకను మంగళవారం అభిమానులు, టిడిపి శ్రేణులు కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలుచోట్ల సేవా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో పత్తూరు సర్పంచి ముత్తూరు రమణ, నాగ పట్నం రామ సుబ్బయ్య, రమేష్ నాయుడు పాల్గొన్నారు.

మహిళా సంఘాల బలోపేతమే లక్ష్యం

ప్రజాశక్తి - ఖాజీపేట : ప్రతి మహిళను లక్షాధికారిణి చేయాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని, మహిళా సంఘాల బలోపేతానికి అందరూ కృషి చేయాలని డిఆర్‌డిఎ పీడీ రాజ్య లక్ష్మి అన్నారు. మంగళవారం స్థానికంగా ఉన్న మహిళ మార్ట్ దుకాణాన్ని ఆమె పరిశీలించారు. నిత్యావసర సరుకుల నాణ్యతను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో లింకేజీ డిపిఎం ధనుంజయ, మహిళా మార్ట్ డిపిఎం హర ప్రసాద్, ఎపిఎం శైలజ, సిసి మున్నయ్య, ఈశ్వరయ్య సిబ్బంది పాల్గొన్నారు.

నేడు వేముల మండల సర్వసభ్య సమావేశం

ప్రజాశక్తి - వేముల : మండల కేంద్రంలోని స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో బుధవారం మండల సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపిడిఒ రాధా కృష్ణ వేణి ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి మూడు నెలలకొకసారి నిర్వహించే సర్వసభ్య సమావేశం ఉదయం 10.30 గంటలకు ప్రారంభ వుతుందన్నారు. జడ్‌పిటిసి సభ్యులు, సర్పంచులు, ఎంపిటిసిలు, కో-ఆప్షన్ సభ్యులు, మండల స్థాయి అధికారులు, సంబంధిత అధికారులు పూర్తి సమాచారంతో తప్పనిసరిగా హాజరుకావాలని తెలిపారు.

క్రైం కార్నర్

బెల్ట్ షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు

ప్రజాశక్తి- సింహాద్రిపురం : మండలంలో బెల్ట్ షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ రవికుమార్ తెలిపారు. మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో విలేకరులతో మాట్లాడారు. బలపనూరు గ్రామంలో బెల్ట్ షాప్ నిర్వహిస్తున్న ఓ వ్యక్తిని అరెస్టు చేసి అతని వద్ద నుంచి మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. అగ్రహారం సమీపంలో జూదం ఆడుతున్న ఏడుగురిని అరెస్టు చేశామని, వారి వద్ద నుంచి రూ. 5190 నగదు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశామని తెలిపారు.

రేషన్ బియ్యం పట్టివేత

ప్రజాశక్తి - దువ్వూరు : పరిధిలోని ఎర్రబల్లె మెట్ట వద్ద అందిన సమాచారం మేరకు వాహనం తనిఖీ చేయగా అందులో 50 బస్తాల రేషన్ బియ్యం పట్టుకున్నట్లు ఎస్ఐ వినోద్ కుమార్ తెలిపారు. ప్రభుత్వం సబ్సిడీ బియ్యాన్ని గ్రామాలలో ప్రజల వద్ద కొనుగోలు చేసి అమ్ముతున్నట్లు గుర్తించి పట్టుకున్నామని చెప్పారు. ఒక బొలెరో వాహనంతోపాటు వ్యక్తిని అదుపులోకి తీసుకున్నామని పేర్కొన్నారు.

చీనీ రైతుల్లో ఆశలు

- రోజురోజుకూ పెరుగుతున్న ధరలు..
- ఆనందంలో రైతన్నలు

ప్రజాశక్తి - పులివెందుల టౌన్

చీనీ ధరలు రోజురోజుకు పెరుగుతుండడంతో రైతుల్లో ఆనందం వెల్లివిస్తుంది. నియోజకవర్గంలోని సింహాద్రిపురం, లింగాల, తొండూరు మండలాలలో అధికంగా చీని పంటను పండిస్తారు. చీకనీ కాయల మార్కెట్ యార్డులో చీనీ కాయల ధరలు పెరుగుతూ ఉన్నాయి. జనవరి నుంచి చీనీ కాయల ధరలు రైతుకు గిట్టుబాటు కూడా లేకుండా ఉన్నాయి. 10 రోజుల నుంచి ధరలు రోజురోజుకు పెరుగుతూ ఉన్నాయి. 10 రోజుల కిందట టన్ను ధర 20 వేల ఉండేది. ప్రస్తుతం ప్రస్తుతం పులివెందుల మార్కెట్లో టన్ను 30 వేల నుంచి 35 వేల రూపాయల మధ్య నడుస్తూ ఉన్నాయి. దీంతో రైతన్నలు ఒకింత ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఇలాగే పెరుగుతూ కనీసం -టన్ను రూ. 40 వేల పైచిలుకు ఉంటేనే గిట్టుబాటు అవుతుందని రైతులు అంటున్నారు. ఏది ఏమైనా పులివెందుల మార్కెట్ యార్డులో చీని కాయల ధరలు పెరుగుతూ ఉండడం చాలా ఆనందంగా ఉందని రైతులు అంటున్నారు.

మహానాడును జయప్రదం చేయాలి

- టిడిపి జిల్లా అధ్యక్షులు శ్రీనివాసరెడ్డి

ఎన్‌ఆర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్యే, నాయకులు

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

మినీ మహానాడు తరహాలోనే మహానాడును జయప్రదం చేయాలని ప్రొద్దుటూరు టిడిపి శ్రేణులకు పార్టీ జిల్లా అధ్యక్షులు, పొలిట్ బ్యూరో సభ్యులు ఆర్. శ్రీనివాసరెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం నియోజకవర్గ మినీ మహానాడును పట్టణంలోని వాసవీ సర్కిల్ సమీపంలోని భారత్ ఫంక్షన్ హాల్‌లో ఘనంగా నిర్వహించారు. మినీ మహానాడు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శ్రీనివాసరెడ్డితోపాటు టిడిపి జిల్లా అబ్జర్వర్ ప్రసాద్, మహానాడు జోనల్ ఇన్‌ఛార్జి, అనంతపురం మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ చౌదరి విచ్చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మినీ మహానాడులో ప్రొద్దుటూరు టిడిపి శ్రేణులు తెలిపిన తీర్మానాలను ముందుగానే ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి సిఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లారని, గుర్తు చేశారు. ప్రొద్దుటూరు ప్రజల కోసం ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి కృషి చేస్తున్నారని వివరించారు. ముందుగా కీ.శే. ఎన్‌టి రామారావు విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, మాజీ ఎంపిపి రాఘవరెడ్డి, టిడిపి నాయకులు ఘంటశాల వెంకటేశ్వర్లు, ఇ.వి. సుధాకర్‌రెడ్డి, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వి.ఎస్. ముక్తియార్, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సి.ఎం. సురేష్ నాయుడు, సీనియర్ నాయకులు బసిరెడ్డి రాజేశ్వర రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆసం రఘు రామిరెడ్డి, టిఎన్‌టియుసి నాయకులు చింతకుంట కుతుబుద్దీన్ ప్రజలు కార్యకర్తలు పాల్గొన్నారు.

రాయలసీమ రూపు రేఖలు మారుతాయి

జమ్మలమడుగు రూరల్ : మహానాడు తరువాత రాయలసీమ రూపు రేఖలు మారుతాయని 43 సంవత్సరాల టిడిపి మహానాడును కడపలో నిర్వహిస్తున్నామని, వైసిపి అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి బెంగళూరు నుంచి మహానాడు కార్యక్రమాలను వీక్షిస్తున్నారని టిడిపి జిల్లా అధ్యక్షులు తెలిపారు. మంగళవారం స్థానిక నానుబాల ఫంక్షన్ హాల్‌లో ఇన్‌ఛార్జి భూపేష్‌రెడ్డి ఆధ్వర్యంలో మినీ మహానాడు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాసుల రెడ్డి మాట్లాడుతూ సూపర్ సిక్స్ పథకాలను జూన్ 12 నుంచి కొత్త పింఛన్ల పంపిణీ, తల్లికి వందనం, ఆగస్టు 15 మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం నవంబర్ డిసెంబర్ నెలలో మహిళలకు నెలకు రూ.15వేల పథకాలను ప్రవేశపెట్టబోతున్నారని పేర్కొన్నారు. వీటిని ప్రజల్లోకి కార్యకర్తలు బలంగా తీసుకొని పోవాలన్నారు. 25 సంవత్సరాల తర్వాత ఉమ్మడి జిల్లాలో పదికి ఏడు సీట్లు గెలవడం మొదటిసారి అన్నారు. భూపేష్ సుబ్బరామిరెడ్డి మాట్లాడుతూ పులివెందులకు దీటుగా జమ్మలమడుగు ఉంటుందన్నారు. జమ్మలమడుగు రూపు రేఖలు మారుస్తారమన్నారు. అనంతరం మాజీ ఎమ్మెల్సీ దేవగుడి నారాయణరెడ్డి, రాష్ట్ర అధ్యక్షుడు జంబాపురం వెంకటరమణారెడ్డి ఇతర నాయకులు ప్రసంగించారు. కార్యక్రమంలో జమ్మలమడుగు నియోజకవర్గంలోని ఆరు మండలాల ముఖ్య కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

అంధ రహిత సమాజం కోసం సహకరించాలి

కార్నియాలు అందజేస్తున్న మృతుని కుటుంబ సభ్యులు

ప్రజాశక్తి - పులివెందుల టౌన్

అంధ రహిత సమాజం నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ సహకరించాలని స్నేహిత అమృత హస్త సేవా సమితి అంధత్వ నివారణ సంస్థ అధ్యక్షులు రాజు అన్నారు. పట్టణంలోని చిన్నన్న రూమ్ సమీపంలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాల విశ్రాంత ప్రిన్సిపల్ అన్నారెడ్డి బాలిరెడ్డి మంగళవారం మరణించడంతో అయన భార్య వెంకట లక్ష్మమ్మ, కుమారులు దామోదర్ రెడ్డి, శరత్ చంద్ర రెడ్డి, కుమార్తె పూర్ణిమ జ్యోష్న, కోడళ్ళు రూప్ సుమన, సుచిత నేత్రదానానికి అంగీకరిస్తూ జిల్లా అంధత్వ నివారణ సంస్థ, స్నేహిత అమృత హస్తం సేవాసమితి నేత్ర సేకరణ కేంద్రం అధ్యక్షులు రాజుకు సమాచారం ఇచ్చారు. వారు టెక్నీషియన్ హరీష్‌తో కలిసి మృతుని నివాసం వెళ్లి పార్థివ దేహం నుండి కార్నియాలను సేకరించి హైదరాబాద్‌లోని డాక్టర్ అగర్వాల్ నేత్రనిధికి పంపారు. ఈ సందర్భంగా స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు మాట్లాడుతూ మనిషి మరణానంతరం మట్టిలో కలిసి పోయే నేత్రాలు దానం చేయడం ద్వారా అంధత్వం తో బాధ పడుతున్న అంధులకు చూపు ఇచ్చి అంధ రహిత సమాజ గా నిర్మించేందుకు ప్రతి ఒక్కరూ నేత్రదానం పై అవగాహనా కల్గి ఉండాలన్నారు. ఎవరైనా నేత్రదానం చేయాలనుకున్నవారు 9966509364 లేదా 7093204537కు సమాచారం ఇవ్వాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా నేత్రదానానికి అంగీకరించిన కుటుంబ సభ్యులకు విశ్రాంత సైనికులు గంగిరెడ్డి, గోపాల్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు రవిచంద్ర రెడ్డి, భూపాల్ రెడ్డి, బంధువులు, సన్నిహితులు, సేవాసమితి బృందం అభినందనలు తెలిపారు.

భారత సైనికులకు అండగా ఉండాలి

ప్రజాశక్తి - వేంపల్లె

దేశంలోని ప్రజల క్షేమం కోసం పోరాడుతున్న భారత సైనికులకు ప్రతి ఒక్కరూ అండగా ఉండాలని పలువురు వక్తలు పేర్కొన్నారు. ఆపరేషన్ సిందూర్ విజయోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం వేంపల్లెలో కూటమి, ప్రజలు, మాజీ ఆర్మీ సైనికులు ఆధ్వర్యంలో తిరంగా ర్యాలీ నిర్వహించారు. భారత దేశ త్రివర్ణ పతాకాన్ని పట్టుకొని స్థానిక ఆర్ టిసి బస్టాండ్ నుంచి నాలుగు రోడ్ల కూడలి వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ దేశాన్ని గొప్ప సేవలు అందిస్తున్న భారత సైనికుల గొప్ప తనాన్ని అభినందిస్తూ తిరంగా ర్యాలీని చేపట్టడం సంతోషకరమని చెప్పారు. పాకిస్తాన్ ఉగ్రవాదాన్ని ఊచకోత కోసిన భారత త్రివిధ దళాలకు ప్రతి భారతీయుడు అభినందనలు తెలపాలని కోరారు. ర్యాలీలో ఆయా పార్టీల నాయకులు, ప్రజలు, మాజీ ఆర్మీ సైనికులు పాల్గొన్నారు.

వైభవంగా హనుమజ్జయంతి వేడుకలు

ప్రజాశక్తి- చక్రాయపేట

రాయలసీమలో పేరు ప్రఖ్యాతి చెందిన గండిక్షేత్రంలో వెలసిన శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానంలో హనుమజ్జయంతి వైభవంగా నిర్వహిస్తున్నారు. రెండవ రోజు మంగళవారం వేద పారాయణం, యాగశాల ప్రవేశం, ద్వారా తోరణం, అగ్ని ప్రతిష్ఠ, హెూమం,మూలమంత్ర హవనం, సోమకుంభ ఆవాహన,స్నపన తిరుమంజనం,లఘు పూర్ణాహుతి, గోష్టి,మహా మంగళహారతి తదితర విశేష పూజలు నిర్వహించారు. హనుమజ్జయంతి ఉత్సవాలు తిరుమలకు చెందిన పాంచరాత్రాగమ పండితులు బి.వి. రామానుజాచార్యులు శిష్య బృందంచే వేద మంత్రోచ్చారణతో నిర్వహిస్తున్నారు. అనంతరం యాత్రికులకు తీర్థ ప్రసాద వినియోగం చేశారు. కార్యక్రమాలన్నీ ప్రధాన అర్చకులు కేసరి స్వామి,ఉప ప్రధాన అర్చకులు రాజా స్వామి పర్యవేక్షణలో నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ అసిస్టెంట్ కమిషనర్ వెంకటసుబ్బయ్య ,ఆలయ పాలకమండలి చైర్మన్ కావలి కృష్ణతేజ, రామమోహన్ శర్మ, అర్చక ముఖ్య అర్చకులు రాధాగోపాలాచార్యులు, సహాయ అర్చకులు రఘు స్వాములు, సిబ్బంది పాల్గొన్నారు.

బైకు ర్యాలీకి తరలి రండి : హనుమాన్ జయంతి ఉత్సవాలు పునస్కరించుకొని గురువారం బైకు ర్యాలీకి తరలిరావాలని వెంకటేశ్వర స్వామి, వీరభద్ర స్వామి దేవస్థానం కమిటీ చైర్మన్ మోపురి రామాంజనేయరెడ్డి (అడ్వకేట్) కోరారు. మంగళవారం మండలంలోని ఆంజనేయపురం, కొండప్ప గారి పల్లె, పోలిశెట్టిపల్లె, రెడ్డివారిపల్లె, బాల తిమ్మయ్య గారి పల్లి, నాగలగట్టుపల్లె ,చిలేకంపల్లి, గడ్డం వారి పల్లె ,పాయలోపల్లె, ఊటుకూరు వాండ్లపల్లి, కుప్పగట్టుపల్లి ,బోడి గుండుపల్లె, మహబూబ్ నగర్, మలికివాళ్ళ పల్లె, గ్రామ గ్రామానికి వెళ్లి ఆహ్వాన పత్రిక అందజేశారు.

హోమం నిర్వహిస్తున్న ఏసి వెంకటసుబ్బయ్య

పేదల ప్రాణాలకు భరోసా

ప్రజాశక్తి - వేముల

సిఎం రిలీఫ్‌ఫండ్ చెక్కును అందజేస్తున్న మైసూరారెడ్డి

సిఎం రిలీఫ్ ఫండ్ పేదల ప్రాణాలకు భరోసా ఇస్తుందని టిడిపి నాయకులు బొజ్జా మైసూరారెడ్డి పేర్కొన్నారు. మండలంలోని గొందిపల్లి గ్రామ పంచాయితీ లోని స్థానిక రంగోరుపల్లెలో నివాసముంటున్న కళ్ళ మల్ల శ్రీనివాసులు రెడ్డికి వైద్య ఖర్చుల నిమిత్తం మంజూరైన రూ. లక్ష సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కును మంగళవారం అందజేశారు.ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామ్‌గోపాల్‌రెడ్డి చొరవతో నియోజకవర్గంలోని ఎందరో పేదల ప్రాణాలను కాపాడుతున్నామని చెప్పారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారికి ఆర్థిక సాయం ఎంతగానో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. సిఎం చంద్రబాబునాయుడు సారథ్యంతో రాష్ట్ర ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల సంక్షేమం, ఆరోగ్యం పట్ల పూర్తి భరోసా కల్పిస్తోందని బొజ్జా మైసూర్ రెడ్డి పేర్కొన్నారు. కార్యక్రమంలో తాళ్లపల్లి వెంకటేశ్వర రెడ్డి, బొజ్జ గంగా ధర్ రెడ్డి, గంగ చంద్రారెడ్డి, రమేష్ రెడ్డి, మదన్ మోహన్ రెడ్డి పాల్గొన్నారు.

సరుకు కొన్న రోజే చెల్లింపులు

-జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి ఆజాద్ వల్లి

ప్రజాశక్తి - పులివెందుల టౌన్

చీనికాయలు కొన్న రోజే రైతులకు డబ్బు చెల్లించాలని, బిల్లులు తప్పనిసరిగా ఇవ్వాలని జిల్లా వ్యవసాయ వాణిజ్య, మార్కెటింగ్ శాఖ అధికారి ఆజాద్ వల్లి అన్నారు. మంగళవారం స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో చీని వ్యాపారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కలెక్టర్ ఆదేశాల మేరకు సమావేశాన్ని నిర్వహించామని తెలిపారు. రైతుల నుంచి ఎటువంటి సూటు తీసుకోకూడదని, ధరల బోర్డును ఏర్పాటు చేయాలని ఆదేశించారు. రైతులకు మేలు జరిగే విధంగా ప్రతి ఒక్క వ్యాపారి కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శి బి శ్రీధర్ రెడ్డి, చీని వ్యాపారులు రమణారెడ్డి, సూరారెడ్డి,సాదక్‌వల్లి పాల్గొన్నారు.

వ్యాపారులతో మాట్లాడుతున్న మార్కెటింగ్‌శాఖాధికారి

మురికి గుంతలో సంచరిస్తున్న పందులు

వెంటాడుతున్న పందుల బెడద

ప్రజాశక్తి - చాపాడు (మైదుకూరు)

మైదుకూరు మున్సిపాలిటీ ప్రజలను పందుల బెడద తీవ్రంగా వెంటాడుతుంది. మున్సిపాలిటీ పరిధిలోని 24 వార్డులలో 16 వార్డుల వరకు మైదుకూరు పట్టణంలోనే ఉన్నాయి. పట్టణ పరిధిలో అన్ని కాలనీలో పందుల బెడద అధికంగా ఉంది .ముఖ్యంగా బద్వేల్ రోడ్డులోని జోసఫ్‌పేట, శాంతినగర్, మహబూబ్ నగర్, మార్కెట్ రోడ్డు, కడప రోడ్డులోని మసీదు రోడ్డు, రిజిస్టర్ కార్యాలయం రోడ్డు, బస్టాండ్, నంద్యాల రోడ్డు, ప్రొద్దుటూరు రోడ్డులోని కెసి కాలువల వద్ద పందుల బెడద అధికంగా ఉంది. మున్సిపాల్టీ సిబ్బంది ఏర్పాటు చేసిన కుండీల వద్ద ఆహర పదార్థాల కోసం కలియతిరుగుతూ అపరిశుభ్రతకు కారణం అవుతున్నాయి. మున్సిపాలిటీ పరిధిలో 120 వరకు నిల్వ ఉండే మురుగు కుంటలు ఉన్నట్లు ఆరోగ్య శాఖ సిబ్బంది గుర్తించారు. ప్రధాన రహదారి వెంబడి పందులు ఒక్కసారిగా రోడ్డు దాటుతున్న డంతో ద్విచక్ర వాహనదారులు వాటిని ఢీకొని ప్రమాదాలకు గురైన సందర్భాలు కోకొల్లలు. మున్సిపాలిటీ అధికారులు పలు దఫాలు పందుల యజమానులు పిలిపించి మాట్లాడినప్పటికీ ఉపయోగం లేదు. అందులో పందుల యజమానులను మున్సిపాల్టీ వర్కర్లుగా విధుల్లోకి తీసుకుంటామని కచ్చితమైన హామీ లేకపోవడంతో వారు పందుల పెంపకాన్ని వదిలేయడం లేదు. వాటిని ఒక చోట సంరక్షించు కోకుండా ఇష్టానుసారంగా వదులుతున్నారు. దీంతో అవి మురుగు కుంటలలో తిరుగుతూ దుర్వాసన వెదజల్లుతు రోగాలకు కారణమవుతున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డులలో ఇష్టానుసారంగా తిరుగుతున్న పందుల బెడద లేకుండా చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

వినతి పత్రం అందజేస్తున్న వైసిపి నాయకులు

ఒఎస్‌డి అరెస్టు దారుణం : వైసిపి

ప్రజాశక్తి- పులివెందుల రూరల్

కూటమి ప్రభుత్వం చేస్తున్న కక్షపూరిత అక్రమ అరెస్టులపై మంగళవారం పులివెందుల ఆర్‌డిఒ కార్యాలయంలో ఇన్‌ఛార్జి అధికారిరెడ్డి లక్ష్మికి వైసిపి నాయకులు వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్రంలో రాజకీయ దురుద్దేశంతో ప్రభుత్వ ఉన్నతాధికారులపై అక్రమ కేసులు నమోదు చేసి జైలుకు పంపుతున్నారని పేర్కొన్నారు. ఒఎస్‌డి కృష్ణమోహన్ రెడ్డి మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలో పులివెందుల ప్రాంతాన్ని అభివృద్ధి చేసిన పాడా సంస్థ ప్రత్యేక అధికారిగా విధులు నిర్వహిస్తూ, పులివెందులలోని ప్రజలతో మమేకమవుతూ ఈ ప్రాంతానికి సుపరిచిత వ్యక్తిగా, ఎటువంటి అవినీతి ఆరోపణ లేకుండా మంచి ప్రభుత్వ అధికారిగా గుర్తింపు తెచ్చుకున్నారు ప్రభుత్వ అధికారి పై కేవలం రాజకీయ కక్ష సాధింపులో భాగంగా అక్రమ కేసుల్లో ఇరికించడం బాధాకరంపేర్కొన్నారు. కార్యక్రమం లో మునిసిపల్ వైస్ చైర్మన్ వరప్రసాద్, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మెన్ చిన్నప్ప, పులివెందుల పట్టణ కన్వీనర్ హాల్ గంగాధర్ రెడ్డి, కౌన్సిలర్లు రాజశేఖర్ రెడ్డి, ఖాదర్‌బాషా, పద్మనాభ రెడ్డి, కో-ఆప్షన్ చంద్రమౌళి, వైసిపి నాయకులు రంగాపురం మధు, కోళ్ల భాస్కర్, కృష్ణమూర్తి, విజయ్ భాస్కర్ రెడ్డి, రవి, తోటం శెట్టి హరి, శ్రీరాములు, యూత్ నాయకులు జశ్వంత్ రెడ్డి, మారుతి రెడ్డి, ప్రశాంత్, జహీర్ పాల్గొన్నారు.

అంబేద్కర్ సర్కిల్లో నిరసన వ్యక్తం చేస్తున్న దళిత సమాఖ్య నాయకులు

దళితులపై దాడులు ఆపాలి

- ఆంధ్రప్రదేశ్ దళిత సమాఖ్య

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

తిరుపతి జిల్లా విద్యానికేతన్ కళాశాలలో బిటెక్ విద్యార్థిపై దాడి చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, నిందితులకు రక్షణ కల్పిస్తున్న అధికార పార్టీ పెద్దలపై చర్యలు తీసుకోవాలని అంబేద్కర్ విగ్రహం వద్ద ఆంధ్రప్రదేశ్ దళిత సమాఖ్య ఆధ్వర్యంలో మంగళవారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎపి దళిత సమాఖ్య జిల్లా నాయకులు యల్లయ్య మాట్లాడుతూ దళితుడు బిటెక్ విద్యార్థి జేమ్స్ పై దాడి చేసి అవమానించినందుకు నిందితులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. విద్యానికేతన్ కళాశాలలో చదువుతూ తన జూనియర్ అయిన అగ్రకుల విద్యార్థులు పెట్టే అవమానాలను భరిస్తూ అవమానంగా మాట్లాడొద్దు అని ప్రశ్నించినందుకు కక్ష గట్టి కరకంబాడి ప్రాంతంలో కిడ్నాప్ చేశారని చెప్పారు. తిరుచానూరు ప్రాంతంలో రెండు రోజులు బందీ చేశారని చెప్పారు. పోలీసులకు దాడి చేసిన గోపి, నాని, యశ్వంత్ నాయుడు, తదితరులపై ఫిర్యాదు చేస్తే కేసు నమోదు చేయకపోవడం దారుణమని తెలిపారు. కార్యక్రమంలో ఆర్ఎంఎస్ కన్వీనర్ లక్ష్మీ దేవి, ఎపి దళిత సమాఖ్య జిల్లా అధ్యక్షుడు బి. జయన్నా, బొడ్డు బాలకుమార్, మహాజన రాష్ట్ర సమితి అధ్యక్షుడు వై. చంద్రశేఖర్, హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ రాష్ట్ర నాయకుడు యం. వెంకటన్న, బహుజన సమాఖ్య ప్రొద్దుటూరు నాయకులు అడ్వకేట్ దొరస్వామి నాయక్, రఘుపతి నాయక్, జయరాం నాయక్, చిన్నయ్య, ఎంఆర్‌పిఎస్ నాయకులు గడ్డం నరసింహులు మాదిగ, రాయలసీమ పరిరక్షణ సమితి నాయకుడు యం. ప్రతాప్ రెడ్డి, ప్రతాప్ పాల్గొన్నారు.

వంతెనపై మట్టి తొలగింపు

- ప్రజాశక్తి వార్తకు స్పందన

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

పెన్నా నది వంతెనపైన ఉన్న రంధ్రాలు బూడి నీరు పోవడం లేదనే కథనాన్ని మంగళవారం ప్రజాశక్తి పత్రికల్లో వెలవడిన విషయం తెలిసిందే. కథనంపై సంబంధిత అధికారులు స్పందించి వంతెనపై రంధ్రాల వద్ద పేరుకుపోయిన మట్టిని తొలగించారు. వర్షం పడినప్పుడు ఎలాంటి ఇబ్బంది లేకుండా నీరు సాఫీగా వెళ్లేలా చర్యలు తీసుకున్నామని అధికారులు పేర్కొన్నారు. దీంతో ప్రజలు, వాహనాదారులు హర్షం వ్యక్తం చేశారు.

వంతెనపై తొలగించిన మట్టి